తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
సోమవారం
06 ఏప్రిల్ 2026
పేజీలు : 8
Follow :



## జనంసాక్షి వార్తకు స్పందన..




### మార్చురీ వద్ద మంచినీళ్ళు కరువు..

నల్లగొండ ప్రతినిధి,ఏప్రిల్ 5,జనం సాక్షి:
నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఉన్న మార్చురీ వద్ద మంచినీళ్లు కరువు అనే కథనం నల్లగొండ జిల్లా జనం సాక్షి ప్రతినిధి ఓడపల్లి మధు రాయడం తో స్పందించిన ఆసుపత్రిలో ని సూపరిండిట్ అలాగే డిప్యూటీ సూపరిండిట్ చొరవతో మార్చిరీ వద్ద ఎన్నో ఏండ్లుగా ఉన్న బాధ ఒక్క జనం సాక్షి వార్త కథనం తో వచ్చిన వారికి నీళ్లు అందించే విధంగా వాటర్ ఫ్యూరిఫైర్ ఏర్పటు చేశారు ఇదే విషయమై నల్లగొండ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. జనం సాక్షి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎన్నో ఏండ్లుగా ఎవరు కూడా ఈ సమస్య ని గుర్తించలేదు అని ఒక్క జనం సాక్షి మాత్రమే గుర్తించి ఈ నీటి సదుపాయం ఏర్పటు లో కీలక పాత్ర పోషించింది అని ప్రజలు తెలిపారు.అలాగే అక్కడ కూర్చోవడానికి ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.


మార్చురీ వద్ద మంచినీళ్లు కరువు
• కలెక్టర్ స్పందించేనా...






### సీరియల్ నెంబర్ ప్రకారమే ధాన్యం కొనుగోలు
### కలెక్టర్ బి.చంద్ర శేఖర్

నల్లగొండ ప్రతినిధి, ఏప్రిల్ 5,జనం సాక్షి:
రబీలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.ఆదివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నల్గొండ సమీపంలోని ఆర్జల బావి వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని తూర్పారబట్టి తాలు,తరుగు, చెత్త వంటివి లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని తీసుకు వచ్చినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్" ఏ" ధాన్యానికి ప్రకటించిన 2389 రూపాయలు, కామన్ వెరైటీకి 2369 రూపాయల మద్దతు ధరను పొందవచ్చని తెలిపారు. ఈ రబీలో జిల్లాలో 401 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు 124 రైస్ మిల్లులను అనుసంధానం చేయగా, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన తేమ కొలిచే యంత్రాలు ,తూర్పారబట్టే యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు అన్ని సిద్ధంగా ఉంచడం జరిగిందని, అంతేకాక సెంటర్ ఇన్చార్జిలకు ఇదివరకె ధాన్యం కొనుగోలుపై శిక్షణ ఇవ్వడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని సీనియార్టీ ప్రకారం సీరియల్ నెంబర్ ప్రకారం కొనుగోలు చేస్తారని ఆయన వెల్లడించారు. ఇందుకు పూర్తి సహకారం అందించాలని రైస్ మిల్లర్లతో ఇది వరకే విజ్ఞప్తి చేయడం జరిగిందని,అనవసరంగా రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆయన రైస్ మిల్లర్లతో కోరారు.నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తో పాటు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రామ్ పతి , మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి ,పిఏసిఎస్ చైర్మన్ నాగరత్నం రాజు, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, తహసిల్దార్ పరుశురాం తదితరులు ఉన్నారు.



### వేములపల్లిలో మాడుగులపల్లి
## బిజెపి మండల కార్యశాల

**మాడుగులపల్లి, ఏప్రిల్ 05( జనంసాక్షి):**
మాడుగులపల్లి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ తరగతుల మహాభియాన్ మండల కార్యశాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు మాడుగులపల్లి మండల బిజెపి అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణా కార్యక్రమానికి పొరుగు మండలమైన వేములపల్లి మండల పరిధిలోని బుగ్గబావిగూడెం గ్రామపంచాయతీలో గల ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాధగోని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, నాయకులు సిద్ధాంతపరమైన అవగాహన కలిగి ఉండాలని, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడాలని పిలుపునిచ్చారు ప్రశిక్షణ తరగతుల ద్వారా పార్టీ భావజాలాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడమే ఈ మహాభియాన్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటరెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మకంటి నరసింహ, బీజేవైఎం సాగర్ అసెంబ్లీ ఇన్చార్జి కడియం సైదులు
మండల నాయకులు వేముల లక్ష్మణ్, రాచకొండ దశరథ, దారమళ్ళ నాగరాజు, దాసరి యాదగిరి,బూత్ అధ్యక్షులు రాచకొండ లింగమ్మ, పోరెడ్డి భగవంతు రెడ్డి, ఎర్రమాద సాయి రెడ్డి, చిమట మహేష్, పల్నాటి రామిరెడ్డి, విద్యాసాగర్ రెడ్డి, అలుగుబిల్లి శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



### ఘనంగా జడ్పీహెచ్ఎస్ పిట్టలగూడెం 1990-91 పదవ తరగతి
## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గుర్రంపోడు:ఏప్రిల్ 05(జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం పిట్టలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990–91 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం హైదరాబాద్ జీకేఆర్ ఫామ్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అలనాటి గురువులైన చింత రెడ్డి ముత్యంరెడ్డి,ఏలూరి అశోక్ కుమార్ రావు,ముషం యాదగిరి, అలుగుబెల్లి సత్యంరెడ్డి లను శాలువా, పుష్ప గుచ్ఛం, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు.35 సంవత్సరాల అనంతరం కలుసుకున్న పూర్వ విద్యార్థులు వారి కుటుంబ విష యాలు, క్షేమ సమాచారాలను తెలు సుకొని, పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆటపాటలతో ఆనందోత్సా హాలతో గడిపారు. ఈ కార్యక్రమం లో పూర్వ విద్యార్థులు సువర్ణ,జ్యోతి, రెహానా బేగం,సుజాత, విజయ, లక్ష్మ ణరావు, నాగ మోహన్, యాద గిరి, వెంకట నారాయణ, వెలుగు శ్రీను,మండలి లింగయ్య సంజీ వరెడ్డి,గోవర్ధన్ రెడ్డి,కట్ట లింగయ్య, జహంగీర్, శ్రీనివాస్ రెడ్డి,శ్రీధర్, రాఘవా చారి, నరసింహ, శంకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

- రైతులకు అన్యాయం జరిగితే బీఆర్ ఎస్ చూస్తూ ఊరుకోదు
- మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



**హాలియా, ఏప్రిల్ 5 జనంసాక్షి:**
త్రిపురారం మండల కేంద్రంలో పంట కొనుగోలు కేంద్రాలను ఆదివారం మాజీ శాసనసభ్యుడు నోముల భగత్ కుమార్ సంద ర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పంట స్థితిని పరిశీలించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంట చేతికి వచ్చినప్పటికీ ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందన్నారు. యాసంగి పంట ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శిం చారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. మిల్లర్లు రైతులకు సరైన ధర ఇవ్వకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. కొంతమంది నాయకులు మిల్లర్ల వద్ద వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో రైతులు నష్టపోతున్నారని అన్నారు.గత పాలనలో రైతుల ధాన్యాన్ని ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసి రైతులకు మద్దతు అందించామని తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించే పథకాల ద్వారా వారు సంతోషంగా ఉన్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి కనిపించడం లేదని విమర్శించారు. రైతులకు అన్యాయం జరిగితే తమ పార్టీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. తక్షణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ, శ్యాంసుందర్ రెడ్డి, మజ్జిగపు వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జంగిలి శ్రీనివాస్, కామిరెడ్డి కృష్ణారెడ్డి, కామిరెడ్డి చంద్రారెడ్డి, అనుముల సత్తిరెడ్డి, బాత్కు నాగయ్య, కంటిపూడి రామారావు, పజ్జూరి పాపయ్య, గూర్పు కోటిరెడ్డి, నగిరి వెంకన్న, చింతకాయల యాదయ్య, షేక్ దస్తగిరి, విజయ్, తాటికొండ తిరుపతయ్య, శివకుమార్, బురాన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



### జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో వివక్షకు వ్యతిరేకంగా

# ఐక్య పోరాటం అవసరం

### జయంతి సందర్భంగా భువనగిరిలో ఘన నివాళులు

### ప్రజలకు నాయకుల పిలుపు

**భువనగిరి టౌన్, ఏప్రిల్ 5 (జనం సాక్షి)**
బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా భువనగిరి జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శులు కొండమడుగు నర్సింహ, అన్నంపట్ల కృష్ణ మాట్లాడుతూ, నేటికీ కొనసాగుతున్న కులవివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా సమాజం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.దేశవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులు, అన్యాయాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు సంఘటితంగా పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక బాబుజీ

### జయంతి సందర్భంగా భువనగిరిలో ఘన నివాళులు

### బీసీ సంఘం పిలుపు

భువనగిరి టౌన్, ఏప్రిల్ 5 (జనం సాక్షి)
భువనగిరి పట్టణ కేంద్రంలో ఆదివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహస్వామి మాట్లాడుతూ, పీడిత, అణగారిన వర్గాల గొంతుకగా నిలిచిన మహనీయుడు బాబుజీ అని కొనియాడారు. ఆయన స్ఫూర్తి నేటి తరాలకు మార్గదర్శకమని, అదే దారిలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ అధ్యక్షుడు సాబన్ కార్ వెంకటేష్, మండల అధ్యక్షుడు జిన్న మల్లేష్, ముదిరాజ్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.







## పెనుయేలు చర్చీలో ఘనంగా ఈస్టర్ పండుగ

**గరిడేపల్లి, ఏప్రిల్ 5 (జనం సాక్షి):**
మండలంలోని అన్ని గ్రామాలలో ఈస్టర్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని వెలిదండ పెనుయేలు చర్చిలో పెనుయేలు సంస్థ వ్యవస్థాపకులు ఆర్చ్ బిషప్ డాక్టర్ జె.సుదర్శనం ఆదేశాల మేరకు వెలిదండలోని క్రైస్తవ సోదరులు ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు పునరుద్దానం గురించి ఆ సంస్థ అధ్యక్షుడు బిషప్ జె జె సామ్యూల్ సన్ ఈస్టర్ సందేశమందించారు. చిన్నారులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. లోక రక్షకుడు యేసుక్రీస్తు శిలువలో మరణించి మూడవ రోజున తిరిగి లేచిన దినాన్ని పురస్కరించుకొని ఆదివారం యేసు పునరుత్థాన దినాన్ని క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలో చర్చిలలో ఉదయం 4 గంటలకే కొవ్వొత్తులు వెలిగించి ఇండ్ల వద్ద నుండి మనయేసు లేచెను మనకెంతో ఆనందం అంటూ కీర్తనలు పాడుచూ చర్చిల్లోకి వెళ్లి స్తుతించారు. అంతేగాక యేసు శిలువపై మరణం ఎంతో పవిత్రమైందని అన్నారు. శిలువ మరణం ఫలితంగా పాపాలు క్షమించబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు ఎం. స్టీవెన్ పాల్, మోషే, ఫిలిప్, వీరస్వామి, సైదులు, బాలాజీ, కృష్ణయ్య, జయమ్మ, నాగమణి, పురుషోత్తం, నాగరాజు సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజం కొరకు కృషి చేయాలి

### వెన్నెల హాస్పిటల్ ఆధ్వర్యంలో వాక్తన్ రన్

సూర్యాపేట(జనంసాక్షి):
ఆరోగ్యవంతమైన సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, ఐఎంఏ ట్రస్ట్ చైర్మన్ కౌన్సిలర్ డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్, ఐఎంఏ అధ్యక్షులు



ఆనంద్ దాంగ్డే అన్నారు. ఆదివారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వాక్తన్ రన్ ను మున్సిపల్ చైర్ పర్సన్ జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. 70 సంవత్సరాల క్రితం సరైన వైద్యం లేక ప్రజలు ఇబ్బందులు పడే వారిని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదన్నారు. పోలియోను పూర్తిగా నియంత్రించారని, మలేరియా వంటి వ్యాధులు నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.వెన్నెల ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నరేష్ మామిడి మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడుకొనుటకు మంచి ఆహారాన్ని తీసుకోవాలని, జంక్ ఫుడ్, వంటి ఆహారానికి దూరంగా ఉండాలని సూచించారు.మనం తీసుకునే వాటర్ బాటిల్ లలో మైక్రో ప్లాస్టిక్ కారకాలు ఉంటాయని తెలిపారు.అవి క్యాన్సర్ రావడానికి కారణం అవుతాయని అన్నారు. బిపి, షుగర్, ఒబిసిటీ, నియంత్రణకు వ్యాయామం చేస్తూ ప్రతి ఒక్కరు 6 నుంచి 8 గంటలు చక్కటి నిద్రపోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉన్నట్లయితే మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చని తెలిపారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా వెన్నెల ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్యశ్రీ, వెన్నెల ఆసుపత్రి డైరెక్టర్లు బయ్య నారాయణ యాదవ్, బయ్య దయాకర్ యాదవ్, ఆస్పత్రి సిబ్బంది నాగరాజు, రియాజ్, రేష్మ, హేమలత, సాయి, బాబీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## షిరిడి సాయిబాబా నూతన కమిటీ ఎన్నిక

### అధ్యక్షునిగా గౌరిశెట్టి అశోక్

**వలిగొండ, ఏప్రిల్ 5 (జనంసాక్షి)**
మండల కేంద్రంలో శ్రీ షిరిడి సాయిబాబా మందిర నూతన కమిటీ ఎన్నికను ఆదివారం నిర్వహించారు.గౌరవ అధ్యక్షులుగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు సోమనబోయిన సతీష్ ,గౌరవ సలహాదారులుగా డాక్టర్ దశరథ , దంతూరి సత్తయ్య , అధ్యక్షులుగా గౌరిశెట్టి అశోక్ , ఉపాధ్యక్షులు బోళ్ల రామచంద్రయ్య , పోక రమేష్ , ప్రధాన కార్యదర్శిగా పంజాల రమేష్ , సహాయ కార్యదర్శిగా కోవాకుల సాయి , గజ్జల అమరేందర్ ,రేగురి అమరేందర్, ప్రచార కార్యదర్శులుగా కూర నరసింహ , సుంకోజు ఆంజనేయులు, కోశాధికారి చీకటిమల వెంకటేశ్వర్లు ,కార్యవర్గ సభ్యులు బుంగమట్ల ఆనంద ,మురారి శెట్టి కృష్ణమూర్తి ,నువ్వుల శ్రీనివాస్, బోడ కుమారస్వామి, రచ్చా లక్ష్మీనారాయణ,బచ్చు శ్రీనివాస్ , చింతల ప్రశాంత్ ,శ్రీలోజు శ్రీరాములు, బుంగమట్ల కిష్టయ్య, తాళ్ల శ్రీనివాస్ కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగినది.

## డా. బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

### మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 5 (జనంసాక్షి):**
డా. బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో స్వాతంత్ర సమరయోధుడు, దేశ రక్షణతో పాటు సామాజిక న్యాయం కోసం అంకితభావంతో సేవలందించిన భారతదేశ తొలి దళిత ఉప ప్రధానమంత్రి డా. బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. యువజన సంఘం అధ్యక్షులు పోతగల్ల సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలర్లు పెద్దల చక్రపాణి, సూరపల్లి రాధికా రమేష్, బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పోతగల్ల దానయ్య, విగ్రహ కమిటీ అధ్యక్షులు చెరుకు నరేష్, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు కరగల్ల కుమార్, కళారంజని వ్యవస్థాపక అధ్యక్షుడు కొమ్ము లక్ష్మణ్, ఎంఆర్పీఎస్ జిల్లా నాయకుడు ఎడ్ల లింగస్వామి, అడ్వకేట్ కిషన్, యువజన సంఘం సభ్యులు చెరుకు సుధాకర్, నరేంద్ర పోతగల్ల, ప్రధాన కార్యదర్శి గ్యార సందీప్, సహాయ కార్యదర్శులు పెద్దల శివ, ఎడ్ల చిరంజీవి, సాంస్కృతిక కార్యదర్శులు కొమ్ము గణేష్, నల్ల శ్యామ్, కోశాధికారి పడిగెలే సురేష్, క్రీడల కార్యదర్శి కరగల్ల భాస్కర్, గౌరవ సభ్యులు గుర్రం రమేష్, గురు నరేష్, పోతగల్ల శివ, పోతగల్ల భరత్, జోగు అనిరుద్, పెద్దల అమరేందర్, వలమల్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాడుగులపల్లిలో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**మాడుగులపల్లి, ఏప్రిల్ 05( జనం సాక్షి):**
నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండల కేంద్రంలో భారత మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 112వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో బాబూజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కత్తుల సైదులు, గిరిధర్ సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్ రమణ శ్రీ పాల్గొని నివాళు లర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రక్షణ, వ్యవసాయ రంగాల్లో జగజ్జీవన్ రామ్ చేసిన సంస్కరణలు మరువలేనివని కొనియాడారు. మాడుగులపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ అరూరి నరేష్ బాబూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయ సాధనకు మనందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శి కాశీం,రికార్డ్ అసిస్టెంట్ చంద్రమౌళి, ఉపేందర్, జీపీఓలు పెద్దమాం శ్రీనివాస్, ఇసాక్, సతీష్, వార్డు మెంబర్ రవి, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**దేవరకొండ, ఏప్రిల్ 05(జనంసాక్షి)**
దేవరకొండ పట్టణంలోని న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి సన్నాయిల ఉమామహేశ్వర్, వనం జగదీశ్వర్ జాగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీనియర్ న్యాయవాది గాజుల ఆంజనేయులు మాట్లాడుతూ.. సామాజిక న్యాయం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన త్యాగాలను, పోరాడిన తీరును స్మరించుకున్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో సపావత్ శ్రీకాంత్, జున్ను ఇద్దయ్య, జాంబ కృష్ణ, బోలె సాయి, గణేష్, రాజు కుమార్, శ్రీరామ్, నరేష్, షణ్ముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు



**చండూరు, ఏప్రిల్ 5 (జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండల కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధులు, భారత తొలి దళిత ఉప ప్రధానమంత్రి, దళిత జాతి అభివృద్ధికై ఎంతో కృషి చేసిన మహనీయులు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు మాదిగ సంఘాల ఐఖ్య వేదిక నాయకులు కురుపాటి గణేష్ ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ సెంటర్ లో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించిన బాబూజీ ఎన్నో అవమానాలు ఎదురైనా దళిత జాతి అభివృద్ధి కోసం, సామాజిక సమానత్వం కోసం ఎంతో కృషి చేశారని, స్వతంత్ర భారతదేశంలో కేంద్ర మంత్రిగా, తొలి ఉప ప్రధానమంత్రిగా సేవలందించారని ఆయన సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదిగలు ఏ పార్టీలో ఉన్నా, ఏ సంఘంలో పనిచేస్తున్నా జాతి ప్రయోజనాల కోసం సమిష్టిగా, ఐఖ్యతతో పనిచేయాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో నాయకులు కురుపాటి సుదర్శన్, ఇరిగి వెంకటేశం, అన్నెపర్తి యాదగిరి, ఇరిగి శంకర్, ఆడెపు పరమేష్, కురుపాటి శ్రవణ్, శాక నర్సింహా, రామ్మోహన్, బుచ్చాల ప్రవీణ్, తాడిశెట్టి సంతోష్, ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తిలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



తుంగతుర్తి ఏప్రిల్ 5(జనం సాక్షి) సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, వివిధ సంఘాల నాయకులు ఏంటి వేడుకల్లో పాల్గొని పూలమాలలు వేశారు ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో అత్యధిక సార్లు పార్లమెంటుకు ఎన్నికైన ఏకైక వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మల్లెపాక సాయి బాబా, కత్తుల నరేష్, రవీందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గుండె గాని రాములు గౌడ్ తడకమళ్ళ రవికుమార్ , గోపగాని రమేష్, బొజ్జ సాయికిరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పిఏసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, కొండరాజు, మాచర్ల అనిల్ దాసరి శ్రీను, పోలేపాక రామచంద్ర, హెంల నాయక్, తదితరులు పాల్గొన్నారు.



ఈస్టర్ పండుగ సందర్భంగా అంగడిపేట స్టేజీ వద్ద ఉన్న బేతేలు ప్రార్థన మందిరం నందు పాస్టర్ కాశి ప్రభు ఆధ్వర్యంలో క్రైస్తవులు చేరి ఈస్టర్ పండుగ సందర్భంగా ప్రార్థనలు చేశారు.ఈ కార్యక్రమంలో చిన్న సుందరయ్య, సాలయ్య, అచ్యుత్, విజయ్, యల్లయ్య,నాగయ్య,ప్రభు తదితరులు పాల్గొన్నారు.
జనంసాక్షి,పి.ఏ.పల్లి



## శివలింగం పునర్ ప్రతిష్ఠకు విరాళం

**వలిగొండ, ఏప్రిల్ 5 (జనం సాక్షి)**
మండలంలోని వేములకొండ గ్రామంలో శివలింగం పునర్ ప్రతిష్ట కార్యక్రమానికి అంబటి అంజయ్య కుటుంబం 51,116 విరాళం అందించారు. ఆదివారం కీర్తిశేషులు అంబటి గంగమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు అంబటి సత్తయ్య, అంబటి గిరి, అంబటి శ్రీనివాస్, సాయికుమార్ ఈ విరాళాన్ని కమిటీకి అందజేశారు.కుటుంబ సభ్యులకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



స్వాతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బీబీనగర్ మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి ఆదివారం కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. అలాగే తాసిల్దార్ కార్యాలయంలోని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి తాసిల్దార్ రెడ్డి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు.
**బీబీనగర్ జనంసాక్షి**



## నిడమనూరు న్యాయవాదుల సంఘ అధ్యక్షుడిగా
# ముప్వ అరుణ్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక
### - చింతగూడెంలో ఘన సన్మానం

హాలియా, ఏప్రిల్ 5 జనం సాక్షి:
అనుముల మండలం చింతగూడెం గ్రామానికి చెందిన ముప్వ అరుణ్ కుమార్ నిడమనూరు న్యాయవాదుల సంఘ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చింతగూడెం గ్రామంలో ఆదివారం గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు ఆయనకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముప్వ రామారావు, చింతగూడెం సర్పంచ్ తగుళ్ల అంజయ్య యాదవ్, రామడుగు సర్పంచ్ మజ్జిగపు నర్సిరెడ్డి, ఉప సర్పంచ్ నామ సైదులు, నల్లగొండ శీను, రేణుక తదితరులు పాల్గొని అరుణ్ కుమార్‌ను శాలువాతో సత్కరించి, వినాయకుడి చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, ముప్వ అరుణ్ కుమార్ నిత్యం ప్రజల మధ్య ఉండి వారి సమస్యలకు స్పందించే మంచి మనసున్న వ్యక్తి అని కొనియాడారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న ఆయనకు ఈ పదవి దక్కడం ఆనందదాయకమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కురాకుల పార్వతమ్మ కృష్ణయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, రామలింగయ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు కురాకుల సత్యనారాయణ, గ్రామ పెద్దలు కదిరి కొండల్, పేడపల్లి సాంబశివ లింగయ్య, మారుతి, కాట్నం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చింతగూడెంలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం
### - డాక్టర్ ముప్వ రామారావు ఆధ్వర్యంలో నిర్వహణ



హాలియా, ఏప్రిల్ 5 జనంసాక్షి:
నల్లగొండ జిల్లా అనుముల మండలం చింతగూడెం గ్రామంలో సామాజిక సేవలో భాగంగా జ్యోతి ఆసుపత్రి సహకారంతో డాక్టర్ ముప్వ రామారావు ఆధ్వర్యంలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు.ఈ శిబిరంలో గుండె, నరాలు, జీర్ణకోశ సంబంధిత వ్యాధులకు నిపుణులైన వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, రోగులకు అవసరమైన వైద్య సూచనలు అందించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సేవలను వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమానికి నిడమనూరు న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ నాయకుడు ముప్వ అరుణ్ కుమార్, కురాకుల వెంకటేశ్వర్లు, సర్పంచ్ తగుళ్ల అంజయ్య యాదవ్, మజ్జిగపు నర్సిరెడ్డి తదితరులు హాజరై శిబిరాన్ని పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు.గ్రామస్తుల ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ స్వగ్రామంలో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ ముప్వ రామారావు, అరుణ్ కుమార్‌లను సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నామ సైదులు, వార్డు సభ్యులు పార్వతమ్మ, కృష్ణయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, రామలింగయ్య, సింగం ప్రవీణ్ కుమార్, పిల్లి పావని పాల్గొన్నారు. అలాగే ఆలయ కమిటీ అధ్యక్షుడు కురాకుల సత్యనారాయణ, గ్రామ పెద్దలు నల్లగొండ శ్రీను, అప్పయ్య, పేడపల్లి సాంబశివ, కదిరి కొండల్, పిల్లి సైదులు, లింగయ్య, మారుతి, కాట్నం సత్యనారాయణ తదితరులు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.పేద ప్రజల చెంతకే నాణ్యమైన వైద్య సేవలు అందించిన నిర్వాహకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## హాలియాలో ఘనంగా హ్యాపీ సండే - ఫన్ డే కార్యక్రమం నిర్వహణ





హాలియా, ఏప్రిల్ 5 జనంసాక్షి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా హాలియా మున్సిపాలిటీలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల విద్యాలయం లో ఆదివారం ఆనందదాయక కార్యక్రమం ఘనంగా నిర్వహించ బడింది. ఈ సందర్భంగా ప్రముఖ యోగ గురువు సైదులు యోగా సనాలు, ప్రాణాయామం, సూర్య నమస్కారాలు నిర్వహించి పాల్గొన్న వారికి శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగ ఎంత ముఖ్యమో వివరించారు. మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషి దైనందిన జీవన విధానంలో యోగను భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. రవీందర్ రెడ్డి, వివిధ వార్డుల కౌన్సిలర్ సలహాదారులు, బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది, ఆర్పీలు, పట్టణ ప్రముఖులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాబు జగ్జీవన్ రావు జీవితం అందరికి ఆదర్శం

### సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ



మునగాల, ఏప్రిల్ 5 (జనంసాక్షి): మండల పరిధిలోని నరసింహాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రముఖ స్వతంత్ర సమరయోధులు సంఘసంస్కర్త సామాజిక ఉద్యమ శిఖరం దళిత జాతి అభ్యున్నతి కోసం అనుక్షణం పరితపించిన గొప్ప రాజకీయ రాజనీతిజ్ఞులు బాబు జగ్జీవన్ రావ్ అని కొనియాడారు. ఆయన అతి చిన్న వయసులోనే ఎమ్మెల్యేగా ఎన్నికై అసెంబ్లీలో అడుగు పెట్టారని, దేశంలోనే 50 సంవత్సరాలు సుదీర్ఘంగా పార్లమెంటు సభ్యుడిగా కొనసాగి సరికొత్త రికార్డు సృష్టించారని 30 సంవత్సరాలు కేంద్రమంత్రిగా వివిధ శాఖలు నిర్వహించి చరిత్ర సృష్టించారని, భారతదేశంలోనే మొట్టమొదటి దళిత నాయకుడిగా అత్యంత ప్రాధాన్యత కలిగిన భారతదేశ ఉప ప్రధాని పదవిని అధిరోహించిన రాజకీయ అపర చాణక్యులని, ప్రధాని పీఠాన్ని అధిరోహించాల్సిన సమయంలో కొన్ని అనివార్య కారణాల వల్ల తృటిలో ఆ పదవిని అధిరోహించక పోయినా.. ఆ పదవికి పూర్తి స్థాయి అర్హులని,నేటి తరం రాజకీయ నాయకులు, ముఖ్యంగా యువత బాబు జగ్జీవన్ రావును ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను కొనసాగించాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తూ వారి జీవితాన్నే స్ఫూర్తిదాయకంగా తీసుకొని ముందుకు వెళ్లాలని, అదే మనం వారికిచ్చే గౌరవం ఘన నివాళులని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్, వార్డ్ సభ్యులు వీరబోయిన నరేష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, దళిత నాయకులు యువత రేపూరి బాబు, కిన్నెర శ్రీను, మిసాల రామ్మూర్తి, కిన్నెర హరీష్, వెంకీ, మనోజ్, గ్రామ పెద్దలు వీరబోయిన వెంకన్న, వీరబోయిన వినోద్, చెర్వుపల్లి లింగయ్య, కేశబోయిన నాగరాజు, అల్లి చిన్న వెంకయ్య, చిన్న వెంకటేశ్వర్లు, చుక్కయ్య, షేక్ మన్సూర్ అలీ., బొమ్మ వీరబాబు, నాగయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తంగడపల్లిలో ఘనంగా మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి



చౌటుప్పల్ ఏప్రిల్ 5(జనంసాక్షి) మున్సిపాలిటీ తంగడపల్లి లో మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు జయంతి కమిటీ అధ్యక్షుడు ఉదరీ వెంకటేష్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. జగ్జీవన్ రాం ఏప్రిల్ 5, 1908 జన్మించారు, పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్త. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చారు. అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్లపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడు. 1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యాడు, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడు. తాను చేసిన సేవలు స్మరించుకునారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకయ్య ,4 వ వార్డు కౌన్సిలర్ ఉదరీ యాదయ్య, 15వ వార్డు కౌన్సిలర్ గడ్డం ఇందిరా రాజారత్నం,మాజీ ఎంపీటీసీ గ్యార కిష్టయ్య, గౌరవ సలహాదారులు ఊదరి బాబురావు ఊదరి కిషోర్ బొజ్జ బుచ్చయ్య, దాసరి లింగస్వామి, ఉప్పలపల్లి లింగస్వామి, ఇప్ప వెంకటేష్, ఊదరి శ్రీనివాస్, ఎద్ల లింగస్వామి, ఊదరి సురేష్, ఊదరి గణేశ్ , ఊదరి మహేష్, జనగాం సురేశ్ ,ఊదరి సుభాష్, దాసరి వినయ్, దాసరి సాయితేజ, కొండగడప వివేక్ ,ఉదరీ ప్రకాశ్ ఉబ్బు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కల సాకారం - ఇందిరమ్మ ఇల్లు

- ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు..
- హ్యాపీ సండే - ఆరోగ్యం కోసం యోగా







చండూరు, ఏప్రిల్ 05 (జనంసాక్షి) చండూరు పురపాలక పరిధిలో ఆదివారం నాడు పలు అభివృద్ధి, సంక్షేమ, సేవా కార్యక్రమాలు ఉత్సాహంగా సాగాయి. మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి వేడుకలు, హ్యాపీ సండే యోగా కార్యక్రమం, ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి మున్సిపల్ పాలకవర్గం, కమిషనర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశాభివృద్ధిలో ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. యోగా వారాంతపు సెలవుదినాన్ని పురస్కరించుకుని హ్యాపీ సండే కార్యక్రమంలో భాగంగా గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులతో కలిసి యోగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రతిరోజూ యోగా చేయడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుంది. విద్యార్థులు చిన్నతనం నుంచే యోగాను అలవాటు చేసుకోవాలి. యోగా వల్ల ఏకాగ్రత పెరిగి విద్యార్థులు చదువుల్లో రాణిస్తారు అని అన్నారు. సొంత ఇంటి కల సాకారం ? ఇందిరమ్మ ఇల్లు 3వ వార్డులో నూతనంగా నిర్మించుకున్న గంజి భ్రమరాంభ ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గం, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం నిరుపేదల సొంత ఇంటి కలను నెరవేరుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కమిషనర్ ఎల్ మల్లేశం వైస్ చైర్ పర్సన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు తెలుకుంట్ల రాజకుమారి, బుషిపాక వాసు, సామ సుజాత, జెల్ల ధనమ్మ, కోన్రెడ్డి మధు, కోడి సుష్మవెంకన్న, కటకం రమేష్ పాల్గొన్నారు. అలాగే ఆయుష్ యోగా ఇన్స్పెక్టర్ వెంకటేష్, మున్సిపల్ అధికారులు శ్రీరాములు, సాయి రామ్, అరవింద్ రెడ్డి, బిల్ కలెక్టర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## పశువుల సంతలో పటిష్టమైన నిబంధనలు పాటిస్తాం

### పశువుల సంత నూతన గుత్తేదారు వర్కాల భాస్కర్ రెడ్డి

కొండమల్లేపల్లి, ఏప్రిల్ 5 (జనంసాక్షి): కొండమల్లేపల్లి పశువుల సంతను 3 కోట్ల 80 లక్షల ఒకవేయి రూపాయలతో కల్వకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన వర్కాల భాస్కర్ రెడ్డి సంతను సొంతం చేసుకున్న విషయం విధితమే. ఏప్రిల్ మొదటి వారం నుండి ఒక సంవత్సరం పాటు నూతన గుత్తేదారు వర్కాల భాస్కర్ రెడ్డి ఆధీనంలో పశువుల సంత నిర్వాహన ఉంటుంది. ఆదివారం నూతన గుత్తేదారు వారి అనుచరులతో కలిసి పూజా కార్యక్రమాల అనంతరం పశువుల సంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన గుత్తేదారు వర్కాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు లోబడే క్రయవిక్రయాలపై రుసుము వసూలు చేస్తామన్నారు. గతంలో లాగా మిగతా, సంతల మాదిరిగా కొండమల్లేపల్లి పశువుల సంతలో రైతులకు వ్యాపారస్తుల మధ్యన, మధ్య దళారుల ప్రమేయం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. గతంలో మధ్య దళారుల ప్రమేయం ఉండడం వలన రైతులు నష్టపోయే అవకాశం ఉన్నందున పటిష్టమైన నియమ నిబంధనలు పాటిస్తున్నామన్నారు. సంతకు వచ్చే రైతులు వ్యాపారస్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పరిస్థితులు గమనించి మూగజీవాలకు ఇబ్బందులు రాకుండా చూస్తామన్నారు. పశువుల సంతలో ఉన్న నీటి తొట్లు, ర్యాంపు, ఇతర సౌకర్యాలతో పాటు అదనంగా మరిన్ని సౌకర్యాలు కల్పించాలని గ్రామపంచాయతీ అధికారులకు కోరుతామన్నారు. కొండమల్లేపల్లి పశువుల సంత మరింత అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. పశువుల సంతలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామపంచాయతీ పాలకవర్గం, అధికారులకు కోరుతామన్నారు. అనంతరం పశువుల సంత నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యాపారస్తులు, వారి ముఖ్య అనుచరులు తదితరులు ఉన్నారు.



# ఖమ్మంలో యాదవ కురుమ ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళనం

○జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు ఘన సన్మానం ○పాల్గొన్న దమ్మపేట,అశ్వారావుపేట నాయకులు



**దమ్మపేట ఏప్రిల్ 5 (జనంసాక్షి):**
ఖమ్మం నగరంలోని రామకృష్ణ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ,జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో యాదవ,కురుమ ప్రజా ప్రతినిధుల సన్మాన కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపొందిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దమ్మపేట మండల యాదవ సంఘం అధ్యక్షుడు జోనుబోయిన శ్రీను,అశ్వారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మ రాంబాబు, అశ్వారావుపేట మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఆళ్ల నాగేశ్వరరావు తదితరులు ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఉప ఎన్నికల్లో అద్భుత విజయం సాధించినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న యాదవ, కురుమ సామాజిక వర్గాలకు చెందిన సర్పంచులు, ఉప సర్పంచులు,మున్సిపల్ కౌన్సిలర్లు,మార్కెట్ కమిటీ ఛైర్మన్లను సైతం సత్కరించారు.సామాజిక వర్గ ఐక్యతను పెంపొందించే దిశగా,అన్ని రంగాల్లో మరింత బలోపేతం అయ్యేందుకు ఈ వేదిక ద్వారా పలువురు వక్తలు పిలుపునిచ్చారు.ఈ వేడుకలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతి నిధులు, సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :**
ఖమ్మం రూరల్ మండలంలోని ఎం. వెంకటాయాపాలెం గ్రామం లో స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, సామాజిక న్యాయం కోసం పోరాడిన గొప్ప రాజకీయవేత్త బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆదివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వేగినాటి విజయ్ కుమార్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ జీవిత ఆశయాలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కోడూరి.కిషోర్ కుమార్,గ్రామ పెద్దలు కోళ్లపూడి రవి,జక్కంపూడి. నాగేశ్వరావు,కొట్టే రామయ్య,పాపిట్ల శ్రీను, బిల్ కలెక్టర్ పంగా.లాలయ్య, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బాబుజగ్జీవన్ రావు 119 వ జయంతి వేడుకలను అంగడిపేట గ్రామ సర్పంచ్ రమావత్ చిరంజీవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.
పి.ఏ.పల్లి,జనంసాక్షి

## పెనుయేలు చర్చిలో ఘనంగా ఈస్టర్ పండుగ

**మునగాల, ఏప్రిల్ 5(జనంసాక్షి):**
మండలంలోని అన్ని గ్రామాలలో ఈస్టర్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పెనుయేలు చర్చిలో ఆర్చ్ బిషప్ డాక్టర్ జె.సుదర్శనం ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరులు ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు పునరుద్దానం గురించి క్లుప్తంగా వివరించారు. చిన్నారులు చేసిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. లోక రక్షకుడు యేసుక్రీస్తు శిలువలో మరణించి మూడవ రోజున తిరిగి లేచిన దినాన్ని పురస్కరించు కొని ఆదివారం యేసు పునరుత్థాన దినాన్ని క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాలలోని చర్చిలలో ఉదయం 4 గంటలకే కొవ్వొత్తులు వెలిగించి ఇండ్ల వద్ద నుండి “మనయేసు లేచెను, మనకెంతో ఆనందం” అంటూ కీర్తనలు పాడుచూ చర్చిల్లోకి వెళ్లి స్తుతించారు. అంతేగాక యేసు శిలువపై మరణం ఎంతో పవిత్రమైందని అన్నారు. శిలువ మరణం ఫలితంగా పాపాలు క్షమించబడ్డాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బిషప్ జె జె సామ్యూల్ సన్, సంఘపెద్దలు కె.రాజు, కరుణమ్మ, కరుణాకర్, సువార్తరాజు, కె. ఉపేందర్, నిరీక్షన్, సంతోషమ్మ, తబిత, రాహెలమ్మ, తిరపమ్మ, ఎల్. రాజు తదితరులు పాల్గొన్నారు.






## చట్టసభలలో దళిత రిజర్వేషన్ సాధనలో ఆయన పాత్ర కీలకం

**కోదాడ, ఏప్రిల్ 5( జనంసాక్షి):**
తెలంగాణ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావ్ 119 వ జయంతి వేడుకలు కోదాడ పట్టణంలో నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్మిక అధ్యక్షుడు చింతాబాబు మాదిగ మాట్లాడుతూ జగ్జీవన్ రావ్ పార్లమెంటులో దళితులకు 15% రిజర్వేషన్ కల్పించాలని అలుపెరగని పోరాటం చేశాడని పేర్కొన్నారు. దేశ ఉప ప్రధానిగా, కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పీడిత ప్రజలకు ఎనలేని సంస్కరణ తీసుకువచ్చి ఆ వర్గాలకు న్యాయం చేయడంలో సఫలీకృతుడయ్యాడని అలాంటి మహనీయుడి ఆలోచనలకు అనుగుణంగా నేటి యువత ముందుకు వెళ్లాలని కోరారు . ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం ఎమ్మెస్ ఎఫ్ నియోజకవర్గ నాయకులు పిడి మర్తి బాబురావు, ఎమ్మార్పీఎస్ నాయకులు సోమపంగు శ్రీను, చింతా వినయ్ ,ఉద్యోగస్తులు పాల్గొన్నారు .

## బాబు జగ్జీవన్ రామ్ జీవితం యువతకు ఆదర్శం

**హాలియా, ఏప్రిల్ 5 జనం సాక్షి:**
సమతావాది, భారత మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఆదివారం అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పి.ఆర్.టి.యు. టి.ఎస్ రాష్ట్ర సహాయ అధ్యక్షుడు మందా సైదులు రావు గౌతమ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశ రక్షణ మంత్రి, రైల్వే శాఖ మంత్రి, వ్యవసాయ మంత్రి వంటి కీలక బాధ్యతలను నిర్వర్తిస్తూ దేశ అభివృద్ధి కోసం, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అని పేర్కొన్నారు. ఆయన జీవితం యువతకు ఆదర్శప్రాయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ కబడ్డీ క్రీడాకారులు యడవెల్లి రాంబాబు, మందా లక్ష్మీ, యడవెల్లి సునీత, జయంత్‌రామ్, మణితేజ్, సాత్విక్‌బాబు, శాన్వీ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**హాలియా, ఏప్రిల్ 5 జనంసాక్షి :**
అనుముల మండలంలోని హాలియా మున్సిపల్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్మన్ చింతల చంద్రారెడ్డి హాజరై బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, ప్రజాహిత రాజకీయ నాయకుడు, సంఘ సంస్కర్తగా బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను స్మరించారు. విద్యాభివృద్ధి, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రసాద్ నాయక్, చిట్టిపోలు కరుణసాగర్, నకిరేకంటి సైదులు, మజహార్ మొయినుద్దీన్, పొదల కృష్ణ, పాంపాటి శ్రీనివాస్, మహమ్మద్ బాబుద్దీన్, తక్కెళ్లపల్లి సైదులు, గడ్డం రమణయ్య, గార్లపాటి గోవర్ధన్, వర్కాల శ్రీనివాస్ రెడ్డి, అన్వర్, హనుమంతరావు, సింగారపు నాగేష్, గౌస్, నయీమ్, పోలే మధుసూదన్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నేరేడుచర్ల (జనంసాక్షి ):**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1972 నుంచి 1975 నందు పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.ఆనాటి గురువులను శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల,వై.చంద్రశేఖర్ రెడ్డి,ఏ. వెంకటేశ్వర్లు, వి.వెంకటేశ్వర్లు, వి బాల సైదయ్య,పి.నరసింహారావు,కే వెంకట్ రెడ్డి, ఎస్ వెంకటేశ్వర్లు, ఎస్ వి సుబ్బారావు, వై నర్సిరెడ్డి, టి వెంకటేశ్వర్లు,సిహెచ్ జానయ్య, ఆర్. రామారావు,డి.అప్పి రెడ్డి, సిహెచ్. కృష్ణకుమారి, ఎన్ సోమయ్య, జానకి రామారావు,సత్యనారాయణ రెడ్డి,ఆనాటి ఉపాధ్యాయులు. కె. వెంకట్ రెడ్డి, వి వేలాద్రి, అయ్యగారు, తదితరుల పాల్గొన్నారు.





# బాబు జగ్జీవన్ రామ్ సేవలు అజరామరం

## ఎదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 5 (జనంసాక్షి):** బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి అందించిన సేవలు అజరామరం అని చైర్ పర్సన్ పోకబత్తిని. అనిత అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం బాబూ జగజ్జీవన్ రామ్ అందించిన సేవలు వెలకట్టలేనివని,దేశ స్వాతంత్రం కోసం పాటుపడుతూనే అణగారిన వర్గాలను అభ్యున్నతి వైపు తీసుకెళ్లాలన్నా తపనతో అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. జగజ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు బుర్ర మహేష్, బానోత్.దివ్య బి.కోటేశ్వరరావు, మున్సిపాలిటీ మేనేజర్ కే.శ్రీధర్ రెడ్డి,జవాన్ బి .హాస్సేన్,బిల్ కలెక్టర్స్ పాషా, నాగమణి,వంగూరి రామకృష్ణ,కళ స్థానిక నాయకులు, మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక న్యాయానికి ప్రతీక బాబు జగ్జీవన్ రామ్

## 119వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా నాయకులు

**ఖమ్మం, ఏప్రిల్ 5, (జనంసాక్షి) :** భారతదేశంలో సామాజిక సమానత్వం, న్యాయం కోసం నిరంతరం పోరాడిన మహానేత, మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఖమ్మం నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ భారత రాజకీయాల్లో అట్టడుగు వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టీఎన్జీవోస్ కేంద్ర సంఘ కార్యదర్శి జయపాల్,అసోసియేట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు ఎర్ర రమేష్, శ్రీధర్ సింగ్, జాయింట్ సెక్రెటరీ తాళ్లూరి శ్రీకాంత్, హరికృష్ణ కోణార్, బుస చంద్రశేఖర్, పబ్లిసిటీ సెక్రటరీ ఎర్రమళ్ళ శ్రీనివాసరావు, హాస్టల్ వెల్ఫేర్ ఫోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, మున్సిపల్ ఫోరం అధ్యక్షులు సుధాకర్, టీఎన్జీవోస్ నాయకులు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర వైద్య సేవలు అమోఘం

## ప్రముఖ వైద్యులు చీకటి భారవి



**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 5:(జనంసాక్షి)** గత పది సంవత్సరాలుగా,120 నెలలుగా ఎటువంటి విరామం లేకుండా ఖమ్మం రూరల్ మండలంలో తమ్మినేని సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో వరంగల్ క్రాస్ రోడ్ లోని తమ్మినేని సుబ్బయ్య భవన్లో గత దశాబ్ద కాలంగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తుండటం అమోఘమని ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ వైద్యులు చీకటి భారవి అన్నారు. మండలం లోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద తమ్మినేని సుబ్బయ్య భవన్లో ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహిస్తున్న ఉచిత మెడికల్ క్యాంపును ఆదివారం డాక్టర్ భారవి సందర్శించారు.ఈ సందర్భంగా భారవి మాట్లాడారు.కేవలం రూ.100కే నెలకు సరిపడా మందులు బిపి,షుగర్ వ్యాధిగ్రస్తు లకు అందజేయడం చాలా గొప్ప విషయమన్నారు. ఎటువంటి లాభపేక్ష లేకుండా పేద ప్రజ లంతా ఆరోగ్యాలతో జీవించాలని వంద రూపాయలుకే మందులు అంద జేయడం సుబ్బయ్య ట్రస్ట్ కే సాధ్యమైంద న్నారు. మరెన్నో సేవలు సీపీఎం,తమ్మినేని సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించా లని, ప్రజలకు మరెన్నో మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా వేసవికాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చిన్నపిల్లలు, మహిళలు,వృద్ధులు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం నాలుగు గంటల్లోపు బయటకు రావద్దన్నారు. కొబ్బరినీళ్లు, మజ్జిగ సేవించా లని తెలిపారు.ఈ సందర్భంగా మెడికల్ క్యాంప్ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్,ఏదులాపురం మున్సిపాలిటీ,రూరల్ మండల కార్యదర్శులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,వడ్లమూడి నాగేశ్వరరావు,జిల్లా కమిటీ సభ్యులు షేక్ బషీరుద్దీన్, వైద్యులు పిల్లల మర్రి సుబ్బారావు, పొన్నం వెంకటరమణ, నిర్వా హకులు ఇంటూరి అశోక్,నందిగామ కృష్ణ,తోట పెద్ద వెంకటరెడ్డి, గోగుల నాగరాజు,పుచ్చకాయల నాగేశ్వరరావు, నాగచైతన్య రెడ్డి, రమేష్ తదితరులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**మధిర, ఏప్రిల్ 05 (జనంసాక్షి):** టీఎస్ యుటిఎఫ్ మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండారు నాగరాజు, ఈ వీరయ్య ల ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భరతమాత ముద్దుబిడ్డ భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న మాన్యశ్రీ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి యాజుఈ నాయకులు ఘనమైన నివాళులర్పించారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్. నాగూర్ వలి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ 40 సంవత్సరాలపాటు పార్లమెంట్లో పలు కీలక సందర్భాల్లో ఎనలేని సేవలు చేశారని ప్రత్యేకించి 1971 పాకిస్తాన్ తో యుద్ధ సమయంలో రక్షణ మంత్రి గా, ఎమర్జెన్సీ అనంతర 1977కాలంలో ఉప ప్రధానిగా కీలక సందర్భాల్లో విశిష్ట సేవలు అందించాలన్నారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం శక్తివంతంగా తీర్చిదిద్దటంలో సుదీర్ఘకాలం కాలంపాటు కీలకపాత్ర పోషించారన్నారు. దళితులు,అట్టడుగు వర్గాల పక్షపాతిగా నిలిచి, ఎన్నో హక్కులను సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో మధిర మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం ,ప్రాంతీయ కార్యాలయం కోశాధికారి ఎండి రఫీ, ఎఫ్ డబ్ల్యు ఎఫ్ కన్వీనర్ మల్లరాజు మధిర మండల ట్రెజరర్ బి. చెన్నయ్య, నాయకులు దారిశెట్టి మహేంద్ర కుమార్ , చప్పిడి వెంకటేశ్వర్లు, కూరపాటి రమేష్ , ,పిడి వై చిన్ని , బి చైతన్య, విశ్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు తలుపుల సాంబయ్య, ధని శెట్టి భాస్కర రావు, ఇర్రి సుధాకర్ ఎస్కే కాజా, ఉపాధ్యాయులు, పాల్గొని ఘన నివాళులర్పించారు.



# రేపు కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

## రైతు సంఘం జిల్లా నాయకులు ప్రతాపనేని

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 5:(జనంసాక్షి )** రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐకేఎస్ ఆధ్వర్యంలో రేపు (మంగళవారం) కలక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి,జిల్లా నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు అన్నారు. ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఖమ్మం రూరల్ మండలంలోని పొన్నెకల్ గ్రామంలో ఆదివారం రైతులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతాపనేని మాట్లాడుతూ... దేశంలో మూఢనమ్మకాలు, దేవుళ్ళ పేరుతో రాజకీయం చేస్తూ ప్రజలను విభజించి పాలిస్తున్నారని విమర్శించారు. దేశంలోని ˉఎకరానికి 40 నుంచి 50 క్వినీటాలు దిగుబడి వస్తుంటే 25 క్వినీటాలే కొనుగోలు చేస్తామనడం సిగ్గుచేటన్నారు.మిగతా పంట ఎవరికి అమ్ముకోవాలన్నారు. వెంటనే ముఖ్యమంత్రి కలగజేసుకొని పండిన ప్రతి గింజను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలన్నారు. లేనిపక్షంలో ఏఐకేఎస్ ఆధ్వర్యంలో మంత్రుల, ఎమ్మెల్యేల ఇళ్ళు ముట్టడిస్తామని హెచ్చరించారు. రైతుల సమస్యలు పరిష్కారం కోసం జరిగే ధర్నాను రైతన్నలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు వడ్లమూడి నాగేశ్వరరావు,సంఘం నాయకులు వరగాని మోహన్ రావు, వెంకన్న,కత్రం ఉపేందర్,కోటి శ్రీనివాసరావు, వరగాని కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాద బాధిత రైతులకు సత్వర న్యాయం కావాలి

## బొంతు రాంబాబు,రైతు సంఘం జిల్లా కార్యదర్శి





**మధిర, ఏప్రిల్ 05 (జనంసాక్షి) :** సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాద బాధిత రైతులకు సత్వరమే పరిహారం అందించాలని మరియు ప్రభుత్వం రైతులకు ఒక్కోటికి కి 2000 రూపాయలు చొప్పున సహాయం అందించాలని డిమాండ్ చేస్తూ స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ మధిర నందు బాధిత రైతుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు× మాట్లాడుతూ దురదృష్టవశాస్తూ సంభవించిన సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదం వల్ల రైతులు తమ సర్వస్వాన్ని పోగొట్టుకున్నట్లు అయింది అని అన్నారు. మిర్చి పంట సాగు చేయడం అంటే నిరంతరం తెగుళ్లతో ప్రకృతితో మార్కెట్తో యుద్ధం చేయాల్సి వస్తుందని అన్నారు అన్నిటిని దాటుకొని పంట చేతికి వస్తే వచ్చిన పంటను స్టోరేజీ నందు భద్రపరిస్తే అగ్ని ప్రమాదానికి దగ్ధమైన విషయం రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని అన్నారు అప్పుల ఊబిలో ఉన్న మిర్చి రైతులు ఆశలను ఈ అగ్ని ప్రమాదం బుగ్గిపాలు చేసిందని అన్నారు ఇన్సూరెన్స్ కంపెనీ జాప్యం చేయకుండా వెంటనే నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఆలస్యం అయ్యే కొద్దీ రైతులకు అందే పరిహారం అప్పులను పెంచుతుందని అన్నారు అధికారులు ప్రజాప్రతినిధులు వేగవంతంగా పారదర్శకంగా నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నాయకులు మడుపల్లి గోపాలరావు సంఘం డివిజన కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు సిఐటియు జిల్లా నాయకులు శీలం నరసింహారావు గువ్వల సీతారెడ్డి మరియు వెంకటరెడ్డి బాధిత రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.బాధిత రైతుల పక్షాన పోరాడేందుకు 30 మందితో కూడిన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.కమిటీ కన్వీనర్ గా దివ్వెల వీరయ్య కో కన్వీనర్ గా గువ్వల సీతారామరెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. బాధిత రైతుల పక్షాన కమిటీ పని చేస్తుందని తెలియజేశారు.